క్లుప్తంగా

వైఎస్సారే స్ఫూర్తి



ఆత్మకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో కరవళ్ల వరదారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు కరవళ్ల రవీంద్రారెడ్డి తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఏటా 36 మందికి పింఛన్లు, దుప్పట్లు, వస్త్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని కాశీనాయన ఆశ్రమం ఆవరణలో సోమవారం 36 మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి ఔదార్యం



ప్రిన్సిపల్‌కు చెక్కు అందిస్తున్న రోశిరెడ్డి

దుత్తలూరు: మండలంలోని రాచవారిపల్లికి చెందిన పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు నంబూరి రోశిరెడ్డి ఈ సంవత్సరం 500 విద్యార్థులకు ఉచిత బస్‌పాస్, పేమెంట్ బస్ పాస్ కోసం రూ.లక్ష వితరణగా అందజేశారు. సోమవారం దుత్తలూరు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సైమన్‌రావుకు చెక్కును అందజేశారు. ప్రతి ఏటా విద్యార్థుల బస్‌పాస్‌ల కోసం ఆర్థికసాయం అందజేస్తున్న నంబూరి రోశిరెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నక్కా మల్లికార్జున, కండ్లగుంట దయాకర్, మీసాల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మరపురాని మహనీయుడు వైఎస్సార్

- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు



ఆత్మకూరు: మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి, నాయకులు

ఆత్మకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను అందించి మరపురాని మహనీయుడిగా కీర్తి గడించారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ వైద్యసేవలు, 108 వాహనాల ఏర్పాటు, ఫీజురీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ తదితర పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని గుర్తుచేశారు. అలాగే వైఎస్సార్ తనయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, పారదర్శక పాలన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా తాము నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటామన్నారు. కార్యక్రమంలో అనంతసాగరం, చేజర్ల ఎంపీపీలు పెయ్యల సంపూర్ణమ్మ, తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పీర్ల పార్థసారథి, కోఆప్షన్ సభ్యుడు సందానీబాషా, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, రఘునాథరెడ్డి, షేక్ రహీం, కొప్పోలు వెంకటేశ్వర్లు, జమీర్, కలాం, వెంగళరెడ్డి, బాలఅంకయ్య, ఉల్సా పెంచలయ్య, ఎస్.ప్రతాప్, బాలచెన్నయ్య, టి.వెంకటేశ్వర్లు, తోడేటి అశోక్, కౌన్సిలర్లు స్వరూపరాణి, నౌషాద్‌బేగం, పి.పెంచలయ్య, ఎస్కే ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని 9వ వార్డు నాగేంద్రపురంలో వార్డు ఇన్‌చార్జి పాలేటి వెంగళరెడ్డి, గోగుల బాలఅంకయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంధ్రా రామచంద్రారెడ్డి, గీతాల వేణుగోపాల్‌రెడ్డి, ఎం.యల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రణీత్, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు

మర్రిపాడు: వైఎస్సార్‌సీపీ కోసం ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలు, నాయకులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి, మర్రిపాడులలో వైఎస్సార్ విగ్రహాలకు విక్రమ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని, ఆయన బాటలోనే వైఎస్సార్ తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా సంక్షేమ పాలనతో ప్రజాభిమానం చూరగొన్నారని తెలిపారు. కార్యక్రమంలో గంగవరపు శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులునాయుడు, జడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, జేసీయస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, వెంగళరెడ్డి, కాంతారెడ్డి, రేవూరు వేణుగోపాల్‌రెడ్డి, ఖాజారసూల్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కీర్తి అజరామరం

ఆత్మకూరురూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కీర్తి అజరామరమని వక్తలు కొనియాడారు. వైఎస్సార్ జయంతి వేడుకలను సోమవారం ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మహిమలూరులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. నువ్వూరుపాడులో వైఎస్సార్‌సీపీ నాయకుడు గడ్డం శ్రీనివాసులురెడ్డి, బోయలచిరివెళ్లలో సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు రావూరి శ్రీనివాసులురెడ్డి, చెంచురెడ్డి, వెంగళరెడ్డి, చెంచుకృష్ణయ్య, భాస్కర్‌రెడ్డి, బుజ్జయ్య, వెంగయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల మండలంలో..

చేజర్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం చేజర్లలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పీర్ల పార్థసారథి, నాయకులు పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు. కోటితీర్థంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గోతం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉప సర్పంచ్ మేకా అరుణమ్మ, ,గ్రామస్తులు పాల్గొన్నారు.

సంగం మండలంలో..

సంగం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సంగం మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంగం చెక్‌పోస్టు సెంటర్, ఎంజీఆర్ సంగం బ్యారేజ్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఊటుకూరు జనార్దన్‌రెడ్డి, రవీంద్రబాబు, భారతీ సిమెంట్స్ ట్రేడర్ రమేష్, బాలిరెడ్డి, కరిముల్లా, ప్రసాద్‌రెడ్డి, ఆదిశేషారెడ్డి, శివ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దువ్వూరులో నేతలు సూరి మదన్‌మోహన్‌రెడ్డి, కొల్లి శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దేవసహాయం, సిద్దిపురంలో గుండాల బాలచంద్రారెడ్డి, గాంధీజనసంఘంలో సర్పంచ్ మానికల చందన్‌కుమార్, మర్రిపాడులో ముడి మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ, ఉడ్‌హౌస్‌పేటలో ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అనంతసాగరం మండలంలో..

సోమశిల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం అనంతసాగరం మండలంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. అనంతసాగరం, రేవూరు, ఆమనిచిరువెళ్ల, పాతాళపల్లి, సోమశిల తదితర గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ శోభ, బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరీమొద్దిన్, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాడులో..



ఏఎస్‌పేటలో..



ఆత్మకూరురూరల్: మహిమలూరులో..

ఏఎస్‌పేటలో..

అనుమసముద్రంపేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మండల కేంద్రం ఏఎస్‌పేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సంధాని, నాయకులు జనార్దన్‌రెడ్డి, కోటిరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, సూరా శ్రీనివాసులురెడ్డి, ఐతా వెంకటేశ్వర్లు, కాటుబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు నాగేంద్రపురంలో..



అనంతసాగరంలో..



సంగంలో..



చేజర్ల: బస్టాండ్ సెంటర్‌లో..

రాజన్న పాలన సువర్ణాధ్యాయం

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



ఉదయగిరిలో కేక్ కట్ చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన ఒక సువర్ణాధ్యాయమని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కొనియాడారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయగిరి నియోజకవర్గంలో వేడుకలు నిర్వహించారు. ఉదయగిరి ట్యాంక్ బండపై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి రాజగోపాల్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు. వైఎస్సార్ బాటలోనే ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన అందించి ప్రజాభిమానం చూరగొన్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ఇబ్బందిపాల్జేసే పరిస్థితులను అధికార పక్షం మానుకోవాలని హితవుపలికారు. అనంతరం పంచాయతీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి, జి.ఓబుల్‌రెడ్డి, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, పాలూరి మాల్యాద్రిరెడ్డి, గణపం బాలకృష్ణారెడ్డి, మోడి రామాంజనేయులు, చెరుకుపల్లి రమణారెడ్డి, మద్దూరు బాబు, కాటం రవీంద్ర, షేక్.అలీఅహ్మద్, గడియాల్చి ఎస్దాని, అక్కి భాస్కర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, గొల్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వింజమూరులో..

వింజమూరులో స్థానిక బంగ్లా సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలను స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పల్లాల కొండారెడ్డి, గోపిరెడ్డి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

దుత్తలూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని పలువురు వక్తలు కొనియాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా సోమవారం దుత్తలూరు సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఎస్తేరమ్మ, సర్పంచ్‌లు మీసాల సుబ్బరాయుడు, కొండారెడ్డి, తిప్పిరిబోయిన వెంగయ్య, సొసైటీ మాజీ చైర్మన్ మండ్ల శివ, నాయకులు కండ్లగుంట వెంకటరెడ్డి, రంగయ్యనాయుడు, మల్లికార్జున, నంబూరి రోశిరెడ్డి, పుల్లారెడ్డి, గోవిందు, గిరి, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వల్లూరి వెంకటరెడ్డి, బంకా వెంగళరెడ్డి, దేవరపాటి సురేంద్ర, శింగవరపు గంగాధర్, మౌలాలి, అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలదంకి మండలంలో..

జలదంకి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం జలదంకి మండలంలో వేడుకలు నిర్వహించారు. జలదంకి మండలంలోని కొత్తపాళెం గ్రామంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన సాగుతోందన్నారు. గ్రామాల్లో టీడీపీ శ్రేణులు వైఎస్సార్‌సీపీ నాయకులపై, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగడం సిగ్గుచేటన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పారదర్శక పాలనను అందించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవెల్లి మాలకొండారెడ్డి, నాయకులు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, వాకా మాధవరెడ్డి, ఎస్‌వీ శేషారెడ్డి, కోర్సుపాటి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రాహ్మణక్రాకలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వేలమూరి శ్రీధర్‌రెడ్డి, తుమ్మల శ్రీనివాసులురెడ్డి, చేజర్ల హరిబాబురెడ్డి, వేలమూరి కృష్ణచైతన్యరెడ్డి, దేవరపల్లి శివారెడ్డి, ద్రోణాదుల వెంకటకృష్ణారెడ్డి, వేలమూరి శ్రీనివాసులురెడ్డి, బంకా వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం మండలంలో..

కొండాపురం: మండలంలోని పలు గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండాపురంలో చిమిలి రవీంద్ర, గుడవల్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. కొమ్మి గ్రామంలో యడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లింగనపాళెం గ్రామంలో బుర్రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎరజాల మాల్యాద్రి, మద్దెల శ్రీనివాసులు, మద్దెల మధు, రాజేష్, కోటేశ్వరరావు, దావులూరి మాల్యాద్రి, వీరెళ్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి మండలంలో..

కలిగిరి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కలిగిరిలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వెఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోడూరు కృష్ణారెడ్డి, వెంకటసుబ్బానాయుడు, రాఘవరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మస్తాన్‌రెడ్డి, జయరామిరెడ్డి, మనోహర్, మోహన్, శ్రీను, ఖాజామెయినుద్దీన్, వేమనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని పంచాయతీల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు.

వాడవాడలా..

వరికుంటపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం వరికుంటపాడు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వరికుంటపాడులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, జేసీఎస్ కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.శ్రీనివాసులు, నాయకులు జి.మల్లికార్జున, డి.చెన్నారాయుడు, ఆర్.మధుసూదన్‌రావు, ఎ.లక్ష్మీరెడ్డి, వై.మాలకొండారెడ్డి, ఆవులయ్య, జి.కొండారెడ్డి, మధు, నాగరాజు, తేజానిహాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం మండలంలో..

సీతారామపురం: మండలంలోని సీతారామపురం, బసినేనిపల్లి, సింగారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పబ్బులేటిపల్లి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రమణారెడ్డి, ఎంపీపీ పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ పాణెం రమణయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, నాయకులు వెంకటరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పాణెం చంద్రమౌళి, ధనార్జున్, గుండ్లపల్లి తిరుపాలు, రేనాటి లక్ష్మయ్య, దంతిక జయపాల్, పిడతల ఓబులేస్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, ఖాసింపీరా, ఖాజావలి, పిచ్చయ్య, చార్లెస్, సుందరం, చిన్నయ్య, లక్ష్మయ్య, హుస్సేనయ్య, నారాయణ, చిన్నక్క, ఆదెమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.




వింజమూరు బంగ్లా సెంటర్‌లో..




జలదంకి: కొత్తపాళెంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న రాజగోపాల్‌రెడ్డి తదితరులు




వరికుంటపాడులో..




సీతారామపురంలో..



జలదంకి బస్టాండ్ సెంటర్‌లో..



దుత్తలూరు సెంటర్‌లో..



కొండాపురంలో..



కలిగిరిలో..

ప్రజల మనసుల్లో చెరగని జ్ఞాపకం



కావలి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కావలి: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



బిట్రగుంట: బోగోలులో..

కావలి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో చెరగని జ్ఞాపకమని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని కావలి నియోజకవర్గంలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులర్పించారు. కావలి పట్టణంతోపాటు అల్లూరు, దగదర్తి, బోగోలు మండలాల్లో నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, మైనార్టీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చెరిగిపోని ముద్ర వేసిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజురీయింబర్స్‌మెంట్, పొదుపు మహిళలకు పావలా వడ్డీ రుణాలు, అర్హులందరికీ ఇళ్లు, జలయజ్ఞం తదితర పథకాలతో రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి వైపు పరుగెత్తించారని గుర్తుచేశారు.

బోగోలు మండలంలో..

బిట్రగుంట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం బోగోలు మండలంలో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో బోగోలులోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోగోలు ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ సభ్యురాలు మద్దిబోయిన కీర్తన, నాయకులు మేకల శ్రీనివాసులు, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య, నాయబ్ రసూల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు మండలంలో..

అల్లూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను అల్లూరు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరు బస్టాండ్ సెంటర్, పేటసత్రం, సింగపేట, పురిణి, బీరంగుంట గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దండా కృష్ణారెడ్డి, బాలకృష్ణంరాజు, గోళ్ల రాజేష్, గుమ్మడి సురేంద్ర, తాండ్ర మల్లి, సుధీర్‌రెడ్డి, షేక్ ఉస్మాన్, నరసింహారావు, సుధ, శేషారెడ్డి, జాంబి, బాలు, భాస్కర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అల్లూరులో..



అల్లూరు: సింగపేట గ్రామంలో..

విద్యాసామగ్రి పంపిణీ



సంగం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం సంగం రాళ్లచెలిక ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు నేతాజీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వెంకటేశ్వరరెడ్డి నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఊటుకూరు జనార్దన్‌రెడ్డి, కాకు మదన్‌కుమార్‌యాదవ్, ప్రధానోపాధ్యాయుడు మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

మర్రిపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, టన్నుకు రూ.370లు ఇసుక విక్రయిస్తున్నట్లు మైనింగ్‌శాఖ డీడీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మర్రిపాడులోని ఇసుక స్టాక్ యార్డు నుంచి నూతన ఇసుక విధానం ద్వారా ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని ఆత్మకూరు ఆర్డీఓ కురబ మధులత, తహసీల్దార్ సీతారత్నంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మర్రిపాడు, మినగల్లు, పల్లిపాడులలో ఇసుక స్టాక్ యార్డులు ఉన్నాయని, అక్కడి నుంచి ఉచితంగా ఇసుక రవాణా చేయనున్నట్లు తెలిపారు.